నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.

**హరిబాబు**

నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) నూతన అధ్యక్షుడిగా జీ హరిబాబు అక్టోబర్ 13న ఎన్నికయ్యారు. అందుబాటు ధరలో ఇల్లు కొనే వారికి వడ్డీ రాయితీ కల్పించే ఇది కేంద్ర పట్టణ, గృహ నిర్మాణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో పని చేస్తుంది. అదేవిధంగా నరెడ్కో చైర్మన్‌గా నిరంజన్ హిరా నందాని, వైస్ చైర్మన్‌గా రాజన్ బందేల్కర్ నియమితులయ్యారు.

nipuna
Every Wednesday Free Supplement
8 నవంబర్ 2023
పేజీలు 8

# భూ సేకరణ చట్టాల ప్రధాన సహేతుక వాదం ఏమిటి?

**1. కింది వారిలో భారతదేశంలో ప్రాంతీయ అస మానతలపై అధ్యయనం చేసింది ఎవరు?**
ఎ. అహ్లువాలియా బి. భట్టాచార్య
సి. శక్తివేల్ డి. కుమార్
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**2. నూతన ఆర్థిక సంస్కరణల తర్వాతి కాలంలో ఆర్థిక అసమానతలు .....**
1) తగ్గాయి 2) పెరిగాయి
3) సమానం 4) ఏదీకాదు

**3. కింది వాటిలో సరైనవి?**
ఎ. పాండే కమిషన్‌ను వెనుకబడిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను గుర్తించమని ఏర్పాటు చేశారు
బి. వాంఛూ కమిషన్‌ను వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు విత్త రాయితీలు, పన్నుల రాయితీల వంటి ప్రోత్సాహకాలను నిర్ణయించమని ఏర్పాటు చేశారు
సి. ఎస్ దత్ కమిటీని పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాల అమలును సమీక్షించడానికి ఏర్పాటు చేశారు
1) సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**4. పాండే కమిషన్ రిపోర్ట్ ప్రకారం భారతదేశంలో వెనుకబడిన జిల్లాలు ఎన్ని?**
1) 245 2) 246 3) 247 4) 248

**5. నాలుగో పంచవర్ష ప్రణాళికలో ఏ అంశాలను ఆధారం చేసుకొని వెనుకబడిన ప్రాంతాలను వర్గీకరించారు?**
ఎ. భౌగోళిక పరిస్థితులు
బి. ఆర్థిక పరిస్థితులు
సి. సాంఘిక పరిస్థితులు
డి. విదేశీ వర్తక పరిస్థితులు
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**6. ఏ కమిటీ సూచనలకు అనుగుణంగా వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి అథారిటీని (అథారిటీ ఫర్ బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంట్-ఏబీఏడీ) ఏర్పాటు చేశారు?**
1) పాండే 2) వాంఛూ
3) అహ్లువాలియా 4) వీపీ నాయక్

**7. ఏ ప్రణాళిక కాలంలో జాతీయ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమిటీ (నేషనల్ కమిటీ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ ఏరియా-ఎన్‌సీడీబీఏ)ని ఏర్పాటు చేశారు?**
1) 4 2) 5 3) 6 4) 7

**8. జాతీయ వెనుకబడి ప్రాంతాల అభివృద్ధి పథకంలో కింది అంశాల్లో సరైనవి?**
ఎ. కేంద్ర, రాష్ట్ర ప్రణాళికల్లో ఉప ప్రణాళికలు రూపొందించడం
బి. వెనుకబడిన రాష్ట్రాలకు ఆర్థిక సహాయం అందించడం
సి. వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టుల్లో పని చేసే ఉద్యోగులకు ప్రోత్సాహకాలు అందించడం
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**9. 7వ ప్రణాళికలో ఏ అంశాలను ఆధారం చేసుకొని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు?**
ఎ. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి ద్వారా ఉత్పాదకత పెంచడం
బి. రవాణా, సమాచారం వంటి అవస్థాపనా సౌకర్యాలు పెంచడం
సి. మార్కెట్ శక్తులను చైతన్యవంతం చేయడం
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి



**10. భారతదేశంలో రాష్ట్రాల ఆర్థిక పురోగతిని కొల వడానికి బహుముఖ గణాంక సూచీని ప్రతి పాదించినవారు?**
1) వాంఛూ కమిటీ
2) నరసింహం కమిటీ
3) రఘురామ్ రాజన్ కమిటీ
4) ప్రణాళికా సంఘం

**11. బహుముఖ గణాంక సూచీ ప్రకారం అత్యంత వెనుకబడిన, ప్రగతి పథంలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రాలు ఏవి?**
1) ఒడిశా, కేరళ 2) ఒడిశా, గోవా
3) బిహార్, కేరళ 4) బిహార్, గోవా

**12. కింది వాటిలో సరికానివి గుర్తించండి?**
ఎ. భారత్ నిర్మాణ యోజన పథకం పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులను కల్పించడం కోసం ప్రవేశపెట్టారు
బి. రాష్ట్రీయ సమ వికాస్ యోజన పథకం ద్వారా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడం
1) ఎ 2) బి
3) ఎ, బి 4) అన్నీ సరైనవే

**13. బీఐఎంఏఆర్‌యూలో లేని రాష్ట్రం ఏది?**
1) బిహార్ 2) మధ్యప్రదేశ్
3) అసోం 4) రాజస్థాన్

**14. 15వ ఆర్థిక సంఘం క్షితి సమాంతర రెవెన్యూ పంపిణీ (హారిజంటల్ డెవల్యూషన్) కోసం కింది ప్రమాణాల్లో ఏ ప్రమాణానికి అత్యల్ప వెయిటేజీ లేదా భారత్వాన్ని ఇచ్చింది?**
1) పన్నులు, కోశ ప్రయత్నాలు
2) అటవీ, జీవావరణం 3) జనాభా
4) జనాభా పనితీరు

**15. 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. చైర్మన్- ఎన్‌కే సింగ్
బి. కేంద్రం వాటా- 49 శాతం, రాష్ట్ర వాటా- 51 శాతం సిఫారసు
సి. ఈ నివేదిక 2021, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**16. ఆర్థిక అసమానతలను గణించడానికి ఆర్థికవేత్తలు ఉపయోగించే సూచిక ఏది?**
1) మానవాభివృద్ధి సూచిక
2) సేన్ ఇండెక్స్ 3) గిని సూచిక
4) పైవన్నీ

**17. 2011 జనాభా లెక్కల ప్రకారం 15 పెద్ద రాష్ట్రాల్లో నివసిస్తున్న జనాభా మొత్తం జనాభాలో 96 శాతం కాగా దీనిలో అభివృద్ధి చెందిన, వెనుకబడిన రాష్ట్రంలో జనాభా వాటా వరుసగా ఎంత?**
1) 50 శాతం, 46 శాతం
2) 51 శాతం, 45 శాతం
3) 54 శాతం, 42 శాతం
4) 46 శాతం, 50 శాతం

**18. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. నికర దేశీయ ఉత్పత్తి 2004-05 నుంచి 2011-12 వరకు 2.8 రెట్లు పెరిగింది
బి. నికర తలసరి దేశీయోత్పత్తి 2004-05 నుంచి 2011-12 వరకు 2.5 రెట్లు పెరిగింది
సి. 2004-11 మధ్య కాలంలో నికర దేశీయ ఉత్పత్తి ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, హర్యానా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక
డి. 2011-12 గణాంకాల ప్రకారం నికర తలసరి ఆదాయంలో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉంది
1) ఎ, డి 2) బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**19. కింది ప్రాంతీయతత్వం, వేర్పాటువాద ఉద్య మాలను జతపర్చండి.**
ఎ. గూర్ఖాలాండ్ 1. పశ్చిమ బెంగాల్
బి. కుకీలాండ్ 2. మణిపూర్
సి. మరుప్రదేశ్ 3. మహారాష్ట్ర
డి. విదర్భ 4. రాజస్థాన్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-2, బి-3, సి-1, డి-4

**20. కింది కమిటీలను సంవత్సరాల ఆధారంగా వరుస క్రమంలో అమర్చండి?**
ఎ. పాండే కమిషన్ బి. వాంఛూ కమిషన్
సి. దత్ కమిటీ డి. వీపీ నాయక్
1) ఎ, బి, సి, డి 2) సి, ఎ, బి, డి
3) ఎ, బి, డి, సి 4) సి, బి, ఎ, డి

**21. ఎవరి అధ్యయనం ద్వారా 1955-90 మధ్య 21 మిలియన్ల ప్రజలు నిర్వాసితులైనట్లు గుర్తించారు?**
ఎ. దాస్ బి. బెనర్జీ
సి. గైక్వాడ్ డి. నోడూర్
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) ఎ, డి

**22. భూ సేకరణ, పునరావాస చట్టం 2013, ప్రస్తుత సవరణ బిల్లు 2015లో ఉన్న ప్రధాన వివాదాంశం?**
1) ఆర్థిక ప్రభావాన్ని లెక్కించడం
2) సాంస్కృతిక ప్రభావాన్ని లెక్కించడం
3) పర్యావరణ ప్రభావాన్ని లెక్కించడం
4) సామాజిక ప్రభావాన్ని లెక్కించడం

**23. భూ సేకరణ వంటి చట్టాల ప్రధాన సహేతుక వాదం ఏమిటి?**
1) ప్రభుత్వం పూర్తి ఆధిపత్యం గలది కాబట్టి అవసరాన్ని బట్టి ఏ ముఖ్యమైన నిర్ణయాన్నయినా తీసుకోవచ్చు
2) వ్యక్తి కంటే కమ్యూనిటీ ప్రయోజనాలు ప్రధానమైనది
3) వ్యక్తులకు ఆస్తి హక్కు ఉండదు
4) వ్యక్తులకు ఆస్తిహక్కు ఉన్నప్పటికీ ప్రభుత్వానికి భూ సేకరణపై సర్వాధికారాలు ఉన్నాయి

**24. కింది వాటిని జతపర్చండి.**
ప్రాజెక్టు రాష్ట్రం
ఎ. సర్దార్ సరోవర్ 1. గుజరాత్
బి. భాక్రా 2. ఆంధ్రప్రదేశ్
సి. తమ్నార్ 3. హిమాచల్‌ప్రదేశ్
డి. పోలవరం 4. ఛత్తీస్‌గఢ్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-1, బి-3, సి-4, డి-2

**25. భోపాల్ గ్యాస్ దుర్ఘటన దినంగా ఏ రోజును ప్రకటించారు?**
1) 1984, డిసెంబర్ 3
2) 1985, డిసెంబర్ 3
3) 1984, ఏప్రిల్ 3
4) 1985, ఏప్రిల్ 3

**26. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. భూ సేకరణ అనేది రాష్ట్ర జాబితా అంశం
బి. మైఖేల్ సెర్నియా ప్రముఖ గ్రంథం- 'Risks analysis and the Risks and Reconstruction model'
సి. మైఖేల్ సెర్నియా పేర్కొన్న స్థానభ్రంశ సమస్యల్లో విద్యానష్టాన్ని గుర్తించాడు
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**27. వివిధ పునరావాస ఉద్యమాలపై నియమించిన కమిషన్లు, ఉద్యమాలతో జతపర్చండి.**
ఉద్యమం కమిటీ
ఎ. సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ 1. మూర్ కమిషన్
బి. పోస్కో 2. ఎన్‌సీ సక్సేనా
సి. చిప్కో 3. చండీప్రసాద్ భట్
1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-3, సి-2
3) ఎ-2, బి-1, సి-3
4) ఎ-2, బి-3, సి-1

**28. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం కింది ఏ ప్రాజెక్టుల కోసం భూ యజమానుల అనుమతి అవసరం లేదు?**
ఎ. జాతీయ భద్రత, రక్షణ ఉత్పత్తులు
బి. పారిశ్రామిక కారిడార్లు
సి. పేదల గృహ నిర్మాణం
డి. సాఫ్ట్‌వేర్ కంపెనీలు
1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, సి, డి 4) ఎ, సి

**29. జాతీయ పునరావాస పునరుద్ధరణ విధానాన్ని ఎప్పుడు రూపొందించారు?**
1) 2002 2) 2003
3) 2004 4) 2005

**30. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన భూ సేకరణ విధాన ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) ఏది?**
1) 123, 214 2) 122, 214
3) 123, 215 4) 111, 2014

**31. తెలంగాణలో కింది ఏ ప్రాంతంలో సెజ్‌ను స్థాపించడం వల్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నది?**
1) ఫార్ములేషన్- రాజాపూర్, పోలేపల్లి
2) ఏరోస్పేస్- ఆదిబట్ల
3) బయోటెక్- శామీర్‌పేట
4) ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్- మహేశ్వరం

**32. 2013 భూ సేకరణ చట్టం అంశంలో సరైనవి గుర్తించండి.**
ఎ. గ్రామాల్లో భూమి కోల్పోతే నాలుగు రెట్లు, పట్టణాల్లో రెండు రెట్ల నష్టపరిహారం చెల్లింపు
బి. సామాజిక ప్రభావ అంచనా తప్పనిసరి చేయాలి
సి. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాజెక్టులకు 70 శాతం ప్రజల అనుమతి కావాలి
డి. ప్రైవేట్ ప్రాజెక్టులకు 80 శాతం ప్రజల అనుమతి కావాలి
1) ఎ, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**33. భూ సేకరణ చట్టం-1894 వచ్చినప్పుడు ఏ రాష్ట్రాలకు ఈ చట్టాన్ని వర్తింపజేయలేదు?**
ఎ. హైదరాబాద్ బి. మైసూర్
సి. ట్రావెన్‌కోర్
1) ఎ 2) ఎ, బి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**34. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. PESAను దిలీప్ సింగ్ భూరియా కమిటీ సూచన మేరకు 1996లో ప్రవేశపెట్టారు
బి. PESA 6వ షెడ్యూల్డ్ ప్రాంతాలకు వర్తించదు
సి. PESA 5వ షెడ్యూల్‌లో ఉన్న ప్రాంతాలకు వర్తిస్తుంది
1) ఎ, బి, సి 2) ఎ, బి
3) ఎ, సి 4) ఏదీకాదు

**35. 1894 భూ సేకరణ చట్టం పునఃసమీక్ష కోసం 1967లో నియమించిన కమిటీ?**
1) స్వామినాథన్ కమిటీ
2) మీనా గుప్తా కమిటీ
3) ఆనంద్ ముల్లా కమిటీ
4) మూర్ కమిటీ

**సవరణ:** గతవారం ఇదే పేజీలోని మొదటి ప్రశ్నను 2011 జనాభా గణాంకాల ప్రకారం అత్యధిక పట్టణ జనాభా శాతం గల మొదటి రాష్ట్రాలు ఏవి గా, 6వ ప్రశ్నలోని సి. ఆప్షన్ ఎస్సీ జనాభా శాతం పరంగా ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా, డి. ఆప్షన్ ఎస్సీ జనాభా లేని రాష్ట్రంగా, 10వ ప్రశ్నలోని డి. ఆప్షన్ 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభాలో ఎస్టీ జనాభా 9.1 శాతంగా చదువుకోగలరు.

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-2, | 3-4, | 4-3, |
| 5-1, | 6-4, | 7-3, | 8-3, |
| 9-4, | 10-3, | 11-2, | 12-1, |
| 13-3, | 14-1, | 15-3, | 16-3, |
| 17-3, | 18-4, | 19-3, | 20-2, |
| 21-3, | 22-4, | 23-2, | 24-4, |
| 25-1, | 26-4, | 27-1, | 28-2, |
| 29-2, | 30-1, | 31-1, | 32-4, |
| 33-4, | 34-1, | 35-3. | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

